సాక్షి

21.08.2021

# యువతకు అండ.. జాతీయ విద్యా విధానం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్

భువనేశ్వర్: ఉన్నత విద్యారంగంలో యువతకు పుష్కలమైన అవకాశాలు కల్పించడం జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ అన్నారు. విద్యాభివృద్ధిలో యువతకు అడుగడుగున ఈ విధానం అండగా నిలుస్తుందని తెలిపారు. భువనేశ్వర్ అఖిల భారత సాంకేతిక సంస్థ(ఐఐటీ)లో పుష్పగిరి సమావేశ మందిరం, రుషికుల్య హాల్ ఆఫ్ రెసిడెన్స్ ప్రారంభోత్సవం పురస్కరించుకుని ఆయన శుక్రవారం ప్రసంగించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తరణ కోసం ఐఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరిందన్నారు. పలు వర్గాల నిరుద్యోగ యువతకు దక్షత అభివృద్ధి కార్యకలాపాలతో ఈ




ప్రసంగిస్తున్న డైరెక్టర్ రాజకుమార్, వేదికపై మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

ఒప్పందం పని చేస్తుందని వెల్లడించారు. కేంద్రమంత్రి సమక్షంలో ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్‌వీ రాజకుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షుడు రంజన్‌కుమార్ మహాపాత్రో ఒప్పంద పత్రాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ వీఆర్ పెద్దిరెడ్డి, ప్రొఫెసర్ వీవీ సత్యం ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.